ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్

శనివారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బాలికలు మెరిశారు. కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో విద్యార్థినులు కాస్త మెరుగైన ఉత్తీర్ణత సాధించగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఫలితాల సాధనలో డీలా పడ్డాయి.

- కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో మెరుగైన ఉత్తీర్ణత, వెనుకబడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ ప్రగతి కాలేజీ కరస్పాండెంట్ సత్తిబాబు, ప్రిన్సిపాల్ బాబ్జీ



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న రిషీ కాలేజీ కరస్పాండెంట్ కోనా సతీష్



విద్యార్థులను అభినందిస్తున్న వివేకానంద కళాశాల కరస్పాండెంట్ దొరబాబు, డైరెక్టర్లు సురేష్‌బాబు, సునీల్ కుమార్



ఎంపీసీలో 986 మార్కులు సాధించిన రోహిత్‌ను అభినందిస్తున్న శ్రీవిద్య కరస్పాండెంట్ జి.సత్యవేణి, డైరెక్టర్ దొరబాబు



హరిప్రియ, ఎంపీసీలో 966



దుర్గా వెంకటలక్ష్మి ఎంపీసీలో 960

నర్సీపట్నం : ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాల్లో వేములపూడి ఏపీ మోడల్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ సంధ్య తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 52 మంది పరీక్షకు హాజరు కాగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ గ్రూపు నుంచి కె.లక్ష్మి 976 మార్కులు, బైపీసీలో పి.నందిని, కె.స్పందన 975 మార్కులు సాధించారు. సీఈసీలో ఎం.గీతావితా 778 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం విద్యార్థులు 56 మంది హాజరు కాగా 46 మంది ఉత్తీర్ణులయ్యారు. నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 46.29 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బి.వి.పద్మావతి తెలిపారు. ఎంపీసీలో నడిపింటి స్ఫూర్తి 952 మార్కులు, ఒకేషనల్ ఎంఎల్‌టీ నుంచి ఎస్.హరిత 989 మార్కులు సాధించింది.

వివేకానంద...

ఇంటర్ ఫలితాల్లో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. సెకండ్ బైపీసీలో పి.హర్షిక 976, ఇ.లావణ్య 966, పి.తేజస్విని 942, ఎంపీసీలో ఎస్.జి.దుర్గారావు 875, కె.బి.ఎస్.ఎస్.వరప్రసాద్ 855 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) విభాగంలో ఎం. శ్రావణి 476, బి.సరస్వతి 469, ఎంఎల్‌టిలో ఎండి.హరికృష్ణ 436 మార్కులు సాధించారు. వీరందరిని కళాశాల కరస్పాండెంట్ ఎఎస్ఎస్‌జి.దొరబాబు, డైరెక్టర్లు ఎవి.సురేష్‌బాబు, బి.సునీల్ కుమార్, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ వై.అప్పారావు, రమణ అభినందించారు.

కింతాడ కేజీబీవీలో...



పావని, ఫస్టియర్ ఎంపీహెచ్‌డబ్ల్యూ 481 మార్కులు



జి.శ్రీదేవి, 963 మార్కులు



పద్మ, సీఈసీ 910

కె.కోటపాడు : ఇంటర్ ఫలితాల్లో మండలంలో కింతాడ కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ(ఎఫ్) కోర్సులో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 36 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 481 మార్కులతో మొదటి సంవత్సరం ఫలితాల్లో కోట పావని టాపర్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 38 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 963 మార్కులతో టాపర్‌గా జి.శ్రీదేవి నిలిచారు. వీరిని కస్తూర్బా ప్రిన్సిపాల్ బి.చిన్నమ్మలు, అధ్యాపకులు అభినందించారు. కె.కోటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభను చూపారు. మొదటి సంవత్సరం పరీక్షకు 60 మంది హాజరుకాగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 57 మందికి 43 మంది ఉత్తీర్ణులైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగమణి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ 959 మార్కులతో హాసిని టాపర్‌గా నిలిచింది. సీఈసీ గ్రూపులో మామాడి పద్మ 910 మార్కులను సాధించింది. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగమణి అభినందించారు.

రాజేంద్రప్రసాద్ జూనియర్ కళాశాల...

ఇంటర్ ఫలితాల్లో శ్రీసాయి విద్యాసంస్థలు వారి డా..రాజేంద్రప్రసాద్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సెకండ్ ఎంపీసీలో ఎ.రాము 986, ఎం.కావ్య 985, ఎస్.రేష్మ రాణి 985, వి.సంపత్ భరత్‌కుమార్ 984, పి.దుర్గదేవి 983, కె.ఓంకార్ 983, బైపీసీలో ఎస్.రేవతి 975 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఆర్.లక్ష్మీప్రసన్న 462, బైపీసీలో కె.ఎం.ఎస్.దేవి 426 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండెంట్ పి.నాగరాజు, ప్రిన్సిపాల్ ఎ.గోపాలరావు, అధ్యాపకులు అభినందించారు.

శ్రీప్రగతి...

ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ యు.సత్తిబాబు తెలిపారు. సెకండ్ ఇంటర్ ఎంపీసీలో సిహెచ్.మనోజ్ఞ 984, బైపీసీలో పి.జ్యోతిర్మాయిదేవి 983 మార్కులు సాధించారు. ఫస్ట్ ఎంపీసీలో ఎస్.శ్రీచందన, ఎం.డి.కుమార్ 464, బైపీసీలో డి.మాధవి 434, పి.జాయ్‌ప్రసన్న 433 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఎ.బాబ్జి, అధ్యాపకులు అభినందించారు.

శ్రీవిద్య...

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారని శ్రీవిద్యా కళాశాల కరస్పాండెంట్ గాడి సత్యవేణి తెలిపారు. ఎంపీసీలో భీమవరపు రోహిత్ 986, కె.కాత్యాయని 978, బి.ప్రసాద్ 977, ఎం.గౌతమ్ 975, బైపీసీలో కె.యమున 986, కె.సుమ గాయత్రి 970 మార్కులు సాధించారు. ఫస్ట్ ఎంపీసీలో రేష్మాకుమారి 463, ఎం.మాధురి 462, పి.గాయత్రి 461, జి.రమాదేవి 461, పి.దీపిక 454, టి.గీతా మాధురి 450 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్, డైరెక్టర్ బోశం దొరబాబు అభినందించారు.

రిషీ కాలేజీ...

ఇంటర్ ఫలితాల్లో రిషీ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ కోనా సతీష్ తెలిపారు. సెకండ్ ఇంటర్ ఎంపీసీలో పి.మహిమ జ్యోతి 986, పి.ఆర్.ఎం. పురోహిత 986, టి.శ్యామ్‌సాయి 985, కె.దుర్గ గాయత్రి 985, బైపీసీలో యు.ప్రణీతి 986 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇంటర్ ఎంపీసీలో ఎన్.రేణుకాదేవి 465, పి.డి.ఎస్.ఎన్.చరణ్‌కుమార్ 465, జ్యోతి కన్వర్ రాజ్ పురోహిత్, పి.శ్రీదేవి, వి.ఈశ్వర్ 464, బైపీసీలో వి.తేజస్విని 435 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్, డైరెక్టర్ ఆర్.వై.నాయుడు, అధ్యాపకులు అభినందించారు.

కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలు

రావికమతం : ఇంటర్ పరీక్షల్లో మరుపాక ఏపీ మోడల్ కళాశాల, గర్నికం కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. మరుపాక ఏపీ మోడల్ కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో 90 మంది పరీక్షలు రాయగా 83 మంది ఉత్తీర్ణత (92 శాతం) సాధించారు. ఎం.సాయి లక్ష్మి ఎంపీసీలో 440 మార్కులు, ఆర్.సుప్రియ బైపీసీలో 429 మార్కులు, కె.ప్రవల్లిక సీఈసీలో 459 మార్కులు సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 85 మంది పరీక్షలు రాయగా వారిలో 81 మంది ఉత్తీర్ణత (95 శాతం) సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో రేణం మౌనిక బైపీసీలో 971 మార్కులు, జి.జ్యోత్స్న ఎంపీసీలో 970 మార్కులు, ఆర్.సత్యవేణి సీఈసీలో 939 మార్కులు సాధించారు. కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ప్రథమ ఇంటర్‌లో 77 మంది పరీక్షలు రాయగా 23 మంది మాత్రమే ఉత్తీర్ణత (30శాతం) సాధించారు. ఎంపీసీలో 12 మందికి 12 మంది విద్యార్థులు పరీక్ష తప్పారు. ద్వితీయ సంవత్సరంలో 107 మందికి 72 మంది (67.29 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 24 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో ఫస్టియర్‌లో 18 మందికి 9 మంది, ద్వితీయ సంవత్సరంలో 24 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించారు. గర్నికం కేజీబీవీలో ప్రథమ ఇంటర్ బైపీసీలో 38 మందికి 31 మంది, ద్వితీయ ఇంటర్ బైపీసీలో 35 మందికి 32 మంది ఉత్తీర్ణత (91 శాతం) సాధించారు. ప్రథమ ఇంటర్ బైపీసీలో ఎస్.రేవతి 433 మార్కులు, దిత్వీయ ఇంటర్ బైపీసీలో అశ్వని 969 మార్కులు సాధించారు.

రోలుగుంట : స్థానిక జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం 143 మంది పరీక్షకు హజరు కాగా 90 ఉత్తీర్ణం సాధించగా 63 శాతం ఫలితాలొచ్చాయి. ద్వితీయ సంవత్సరం 158 పరీక్షకు హజరు కాగా 121 మంది ఉత్తీర్ణత చెంది 77 శాతం ఫలితాలొచ్చాయి. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని మద్దు గౌతమి 986 మార్కులు సాధించి కాలేజ్ టాపరే కాకుండా జిల్లాస్థాయిలోనే టాపర్‌గా నిలిచినట్టు ప్రిన్సిపాల్ అప్పలరాజు తెలిపారు. ఎల్.చైతన్య 956 మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీ గ్రూపు నుంచి ఆర్.భారతి 944 మార్కులు సాధించారు. సీఈసీ నుంచి ఆర్.దివ్యలక్ష్మి 946 మార్కులు సాధించారు.

కేజీబీవీలో...

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపు నుంచి 38 మందికి 32 మంది ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరం 33 మందికి 33 మంది ఉత్తీర్ణత చెందినట్టు ఎస్‌వో తులసి తెలిపారు. వీరిలో ద్వితీయ సంవత్సరంలో ఆర్.భవానీ 973, కె.యమున 963 మార్కులు తెచ్చుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కె.సౌజన్య 481 మార్కులు సాధించింది.

మాకవరపాలెం : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ భారతశ్రీ తెలిపారు. సెకండ్ ఇంటర్ 78 మంది పరీక్షలకు హాజరు కాగా 63 ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ కళాశాల నుండి మొదటి సంవత్సరం 29 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్ 32 మందికి 31 మంది పాస్ అయ్యారని త్రివేణి తెలిపారు. ఎంపీసీ విభాగంలో ఎల్.హరిప్రియ 966, బి.దుర్గా వెంకటలక్ష్మి 960, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ ఎం.లక్ష్మీ లావణ్య 446, ఇ.శైలజ 436 మార్కులు సాధించారు.



ఎం.గీతావిత, సీఈసీలో 778



కె.లక్ష్మి, ఎంపీసీలో 976





పి.నందిని, కె.స్పందన బైపీసీలో 975



రేణం మౌనిక, బైపీసీలో 971



జి.జ్యోత్స్న ఎంపీసీలో 970



మద్దు గౌతమి, ఎంపీసీ 986



ఆర్.భావన, 973

శ్రీ విజ్ఞాన విజయభేరి



బి.నవ్యశ్రీ, బైపీసీ 988



జె.వర్షిణి, ఎంపీసీ 981

రోలుగుంట : ఇంటర్ ఫలితాల్లో చోడవరం మండలం కొత్తూరు జంక్షన్‌లో గల శ్రీ విజ్ఞాన కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీలో బి.నవ్యశ్రీ 988, అదే విధంగా ఎం.కుమారి 981. పి.దుర్గ 971, ఎస్.విజయ 962, ఆర్.శిరీష 959 మార్కులు సాధించారు. ఎంపీసీలో జె.వర్షిణి 981, ఆర్.గాయత్రి దేవి 980, వి.లహరి 976, ఎం.లిఖిత 970, ఎస్. నేహ 965, వై.ధనలక్ష్మి 950 పి.దివ్య 950 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.జ్ఞాన ప్రసూన 465, ఎ.నాగలక్ష్మి 462, ఇ.భారతి 460, ఎస్.వసంత 456, యు.అలేఖ్య 450, మార్కులు సాధించారు. బైపీసీలో కె.చిన్మయి 428, ఎల్.లావణ్య 421,ఎస్.దుర్గా ప్రసాద్ 420 మార్కులు సాధించి కాలేజీ సత్తా చాటడంపై విద్యార్థులకు కాలేజి కరస్పాండెంటు ఇ.గోవిందరావు, డైరెక్టర్లు, బి.రామకృష్ణ, బి.జి.దామోదర్, అధ్యాపక బృందం అభినందించారు.

కేజీబీవీ విద్యార్థుల విజయకేతనం



యాదగిరి నందిని, ఎంపీసీ ఫస్టియర్ 460



గండేపల్లి దివ్య ఎంపీసీలో 961

దేవరాపల్లి: ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బాగాంధీ బాలికలు సత్తా చాటారు. ఈ విద్యాలయంలో కేవలం ఎంపీసీ మాత్రమే ఉంది. ఇక్కడి నుంచి ఫస్టియర్ ఇంటర్‌కు 34 మంది హాజరు కాగా 29 మంది (85.29 శాతం) ఉత్తీర్ణ సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 23 మంది పరీక్షలు రాయగా 22 మంది బాలికలు(96 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఇంటర్ ఫస్టియర్‌లో యాదగిరి నందిని 460 మార్కులు సాధించగా, సెంకడ్ ఇంటర్ విద్యార్థి గండేపల్లి దివ్య 961 మార్కులు సాధించింది. తెనుగుపూడి డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో నుంచి ఫస్టియర్ ఎంపీసీ నుంచి 57 మంది పరీక్షకు హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకెండ్ ఎంపీసీ నుంచి 33 మందికి గాను 21 మంది పాసయ్యారు. ఫస్టియర్ బైపీసీ నుంచి 50 మందికి గాను 49 మంది ఉత్తీర్ణులు కాగా సెకండియర్ బైపీసీ నుంచి 28 మందికి 21 ఉత్తీర్ణులయ్యారు. వారిలో ఫస్టియర్ బైపీసీలో ఆర్.అవినాష్ 401 మార్కులు, సెకెండ్ బైపీసీలో కె.చంటి 923 మార్కులు సాధించారు.

ఫలితాల్లో వెనుకబడిన దేవరాపల్లి ప్రభుత్వ కళాశాల....

ఇంటర్ ఫలితాల్లో దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకబడింది. ఈ కళాశాల నుంచి ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో 21మందికి గాను కేవలం ఐదుగురు, ఎంపీసీలో 22 మందికి ఆరుగురు ఉత్తీర్ణులయ్యారు. హెచ్‌ఈసీలో 26 మందికి నలుగురు, సీఈసీలో 21 మందికి గాను కేవలం ఒక్కరు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బైపీసీలో 22 మందికి ఐదుగురు, ఎంపీసీలో 22 మందికి 8 మంది, హెచ్‌ఈసీలో 15 మందిలో తొమ్మిది మంది, సీఈసీలో 18 మందికి 13 మంది మాత్రమే ఉత్తీర్ణలయ్యారు. ఈ కళాశాల ఇంటర్‌లో కేవలం 18 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ ఇంటర్‌లో 45.45 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ కాలేజీలో పడిపోయిన ఉత్తీర్ణత



వై.స్వాతి ఎంపీసీ ఫస్టియర్ 417



జి.వెంకటపద్మ బైపీసీ 966

బుచ్చెయ్యపేట : మండలంలో గల వడ్డాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణత శాతం పడిపోయింది. గతంలో 60 నుండి 80 శాతం వరకు ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 30 శాతానికి పడిపోయింది. శనివారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో 77 మందికి 21 మంది పాసయ్యారు. 27.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 64 మందికి 20 మంది పాసయ్యారు. 31 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో పత్తి రమ్య ఎంపీసీలో 844,బి రేవతి సీఈసీలో 808,ఎలకా ఆశ్లేష బైపీసీలో 792 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎ నాగపూర్ణేశ్వరరావు సీఈసీలో 354 మార్కులు,జి శాంతి బైపీసీలో 339,పినబోయిన కోకిల ఎంపీసీలో 268 మార్కులు సాధించారు. కాలేజీలో మొత్తం 141 మందికి 41 మంది ఉత్తీర్ణత సాధించగా 100 మంది ఉత్తీర్ణత సాధించలేదు.

కేజీబీవీలో : వడ్డాది కేజీబీవీలో ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40 మందికి గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 35 మంది విద్యార్థులకు గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో వై స్వాతి ఎంపీసీలో 417 మార్కులు, ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లోఎ వెంకటపద్మ బైపీసీ 966 మార్కులు సాధించారు.

క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో శతశాతం ఫలితాలు

గొలుగొండ: ఇంటర్ ఫలితాల్లో మండలంలో ఏపీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 89 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం నూరుశాతం సాధించినట్టు ప్రిన్సిపాల్ కోటేశ్వర్రావు తెలిపారు. కస్తూర్బా బాలికల వసతి గృహంలో ప్రథమ సంతవ్సరం బాలికలకు 97శాతం, ద్వితీయ సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని వసతిగృహం అధికారి సుధ తెలిపారు. కృష్ణదేవిపేట జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 79 శాతం, ద్వితీయ సంవత్సరం 79 శాతం ఉత్తీర్ణత సాధించనట్టు కళాశాల అధికారులు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 929 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన గొంప లోవ వరశంకర్‌ను ప్రిన్సిపాల్ శ్రీహరి, సిబ్బంది అభినందించారు.

కస్తూర్బాలో 80 శాతం ఉత్తీర్ణత

నాతవరం : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కస్తూర్బా పాఠశాలలో రెండో సంవత్సరం 80 శాతం, మొదట సంవత్సరం 65 శాతం ఉత్తీర్ణ సాధించారని ప్రిన్సిపాల్ కె.భవానీ తెలిపారు. బైపీసీలో వెంకట వర్షిణి 882 మార్కులు సాధించిందన్నారు. నాతవరం హైస్కూల్లో మొదట సంవత్సరం ఇంటర్‌లో పది మందికి ముగ్గురు విద్యార్థులు, రెండో ఏడాది ఇంటర్‌లో ఇద్దరికి ఒక్కరే ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో వరహాలబాబు తెలిపారు.

మాడుగుల ప్రభుత్వ కళాశాలలో 57.4 శాతం ఉత్తీర్ణత



కళాశాల టాపర్‌గా నిలిచిన జి.హిందూ

మాడుగుల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది బాలికలే అత్యధిక మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌కు 214 మంది విద్యార్థులు హాజరు కాగా 123 మంది ఉత్తీర్ణత పొందారు. 57.4 శాతం సాధించారు. మొదటి సంవత్సర విద్యార్థులు 218 మంది హాజరు కాగా 99 మంది ఉత్తీర్ణత సాధించారు. 45 శాతం వచ్చింది. ద్వితీయ బైపీసీలో జి.హిందూ 850 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. సీహెచ్.రమ్య ఎంపీసీలో 846 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరిని కళాశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ ఏడాది మొదటి, ద్వితీయ ఇంటర్‌లో బాలికలే టాపర్‌లుగా నిలిచారు. పరీక్ష తప్పినవారికి సప్లమెంటరీ పరీక్షలు మే 12 వ తేదీ నుంచి జరగనున్నాయని ఈ ప్రిన్సిపాల్ శిరీషారాణి తెలిపారు.

దేవరాపల్లిలో శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సంఘ నాయకులు

దేవరాపల్లి : క్రైస్తవ మత ప్రచారకులు ప్రవీణ్ పగడాల మృతిపై నిజానిజాలు వెల్లడించాలని క్రైస్తవ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆయన మృతికి సంతాప సూచనగా మండల కేంద్రం దేవరాపల్లిలో శనివారం సాయంత్రం శాంతి ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మండల నలుమూలల నుంచి క్రైస్తవులు పాల్గొన్నారు. తామంతా ప్రజల క్షేమం కోసం ఏసుక్రీస్తు సేవకులుగా పని చేస్తున్నామన్నారు. మత సామరస్యాలకు నెలవైన భారతదేశంలో ఇటువంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ర్యాలీలో పాల్గొన్న వారంతా కోరారు. జోహార్ ప్రవీణ్ పగడాల అంటూ నినాదాలు చేశారు.

చిన్నారులకు టీకాలు

కె.కోటపాడు :0–5 ఏళ్లలోపు చిన్నారులకు వేసే వ్యాక్సిన్‌ల ద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని లంకవానిపాలెం పీహెచ్‌సీ హెచ్.ఏ.పి.త్రినాథ్ అన్నారు. పొడుగుపాలెంలో శనివారం చిన్నారులు, గర్భిణులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 8 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పెంటావాలెంట్, పీసీవీ, పోలీయో వ్యాక్సిన్‌ను వేశారు. నలుగురు గర్భిణులకు ధనుర్వాతం, డిఫ్తీరియా వ్యాధి బారిన పడకుండా టీకాలు వేశారు. చిన్నారులకు నిర్ణీత వయస్సులో తప్పకుండా వ్యాక్సిన్‌లను వేయించాలని త్రినాథ్ కోరారు. ఏఎన్ఎం గాలి లక్ష్మి, సంతోషికుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వంటగ్యాస్ ధర తగ్గించాలి

నర్సీపట్నం : వంట గ్యాస్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం పెనుభారం మోపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ బొంతు రమణ పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో సతమతమవుతున్న ప్రజలపై గ్యాస్ బండ ధర గుదిబండగా మారిందన్నారు. ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

జంగిల్ క్లియరెన్స్

గొలుగొండ : విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు శనివారం జంగల్ క్లియరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆరిల్లోవ అటవీ మార్గంలో తుప్పల వల్ల తరుచూ విద్యుత్ సమస్య రావడంతో విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకొని తుప్పలు, చెట్లు తొలగించారు.

కేజేపురంలో బాలాంజనేయస్వామి తీర్థం



కె.జె.పురంలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

మాడుగుల రూరల్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకోని, కె.జె.పురం తెలకలదీపం వద్ద గల బాలాంజనేయ స్వామి తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి స్వామి వారి శోభాయాత్ర ప్రారంభించారు. యాత్రలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అన్నసమారాధన జరిపారు. పోలీసుశాఖలో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో మజ్జిగను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయం వద్ద భైరో భజన పోటీలు నిర్వహించారు. 12 భజన బృందాలు పాల్గొన్నాయి.

రావికమతం : దొండపూడి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వాటర్ ట్యాంకు వితరణ



మాడుగుల రూరల్ : ఎం.కోడూరు మోదమాంబ ఆలయానికి దాతలు మినీ వాటర్ ట్యాంకును శనివారం అందజేసారు. గ్రామానికి చెందిన మండల వైఎస్సార్ యూత్ అధ్యక్షుడు కలిమి గోపాల్, పంచాయతీ వార్డు సభ్యుడు, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు పోతిన జగదీశ్ సహకారంతో రూ.17వేలు విలువ చేసే మినీ వాటర్ ట్యాంకును సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గొల్లవిల్లి సంజీవిరావుకు అందజేశారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం

మాడుగుల : మాడుగుల వాసవీ క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా కొట్యాడ రమేష్, కార్యదర్శిగా కొట్యాడ దేముళ్లు, ట్రెజరర్‌గా జాగాని కామేష్, 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. వనిత క్లబ్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. శనివారం వేణుగోపాల స్వామి ఆలయంలో కోఆర్డినేటర్ శ్రీనాదు శ్రీనివాసరావు, ఆర్సీ నానాజీ, జోన్ చైర్మన్ మాధవి, బలరామ్ నూతన కార్యవర్గాన్ని సత్కరించారు.